ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ బీఎస్ లత
- జగిత్యాల రూరల్ మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమశాతాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల రూరల్, నవంబర్ 9: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లి, కల్లెడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆమె పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు, సాకర్యాలు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల వివరాలు నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. తాలు, తప్ప లేకుండా ధాన్యం శుభ్రం చేయాలని, నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీ వరప్రసాద్, ఎఫ్ఐ రాజేంద్రప్రసాద్, ఏపీఎం గంగాధర్, సీసీలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

రాయికల్, నవంబర్ 9: జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రాయికల్ పట్టణంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం రాయికల్ గుడేటి రెడ్డి సంఘ భవనంలో 120 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 64 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాయికల్ పట్టణం, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రాయికల్ పట్టణం అభివృద్ధి పనులకు రూ.5 కోట్ల 80 లక్షలు మంజూరయ్యాయన్నారు. మైతాపూర్, చెర్ల కొండాపూర్‌లో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటి 80 లక్షలు మంజూరు చేస్తామన్నారు. అనంతరం రామాజీపేట రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, పట్టణంతో పాటు మండలంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, పీఏసీఎస్ చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు రవీందర్ రావు, అచ్యుతరావు, శ్రీనివాస్, మహేంద్రబాబు, జీవన్ రెడ్డి, ముత్తన్న, సురేశ్, పోచమల్లు గౌడ్, రవి, భిక్షపతి, రామ్మూర్తి, రవి, తిరుపతి గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

ఘనంగా రథోత్సవం

రాయికల్, నవంబర్ 9: మండలంలోని రామోజీపేట రామాలయం వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన రథంపై సీతారాముల ఉత్సవమూర్తులను ఉంచి ఆలయం చుట్టూ ఊరేగించారు. రథోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల కమిటీకి అభినందనలు

రాయికల్, నవంబర్ 9: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా సింగరావుపేట గ్రామానికి చెందిన బర్కం మల్లేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కొండపలుకుల రత్నాకర్ రావు, మహిళా అధ్యక్షురాలిగా రాచమడుగు స్పందన, ప్రధాన కార్యదర్శిగా పెంద్రం కవితను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, నూతన మండల కమిటీ సభ్యులను మండలంలోని నాయకులు అభినందించారు.

కంటి శస్త్ర చికిత్సలు

జగిత్యాల రూరల్, నవంబర్ 9: జగిత్యాలలోని పావని కంటి దవాఖాన, ఆపీ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గంలోని 12 మంది పేదలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసి మందులు, కళ్లద్దాలను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్, నాయకులు బాలముకుందం, ఆరుముల్ల పవన్, రంగు మహేశ్, శ్రీరామ్, భిక్షపతి, బోగ అరవింద్, శ్రీకాంత్, దవాఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

రాయికల్, నవంబర్ 9: కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాయికల్ 4వ వార్డు కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి శనివారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. హామీలను అమలు చేసేలా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

ఓటు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, నవంబర్ 9: ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. స్వీప్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025లో భాగంగా జిల్లా వ్యాప్తంగా శని, ఆదివారం ఓటు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2025 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండే యువత, కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు, మార్పులు, చేర్పులకు, వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలిపేందుకు కోసం పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారన్నారు. అర్హులు వెబ్‌సైట్ voters.eci. gov.in ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి

జగిత్యాల, నవంబర్ 9: జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కలెక్టర్లను ఆదేశించారు. సమగ్ర కుటుంబ సర్వేపై శనివారం ఆయన సీఎస్ శాంతికుమారి, సందీప్‌కుమార్ సుల్తానియాతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సర్వేపై ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యుమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలు అపోహలు పడకుండా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే కోసం జారీ చేసిన బుక్‌లెట్‌లోని అంశాల్లో అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్‌వైజర్లు, మండల ప్రత్యేకాధికారులు పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సందేహాలు ఉంటే ఎంపీడీవో, తహసీల్దార్ల దృష్టికి తేవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవో మధుసూదన్ పాల్గొన్నారు.

మైనార్టీ కమిషన్ చైర్మన్‌కు స్వాగతం

మైనార్టీ కమిషన్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల, నవంబర్ 9: జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ శనివారం జిల్లా కేంద్రానికి వచ్చారు. ఆయనకు అదనపు కలెక్టర్ బీఎస్ లత, అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, ఆర్డీవో మధుసూదన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన డా. వీఆర్కే ఫార్మసీ కాలేజీని సందర్శించారు. కార్యక్రమంలో డీఎండబ్ల్యూ చైత్రు, తహసీల్దార్ రాం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. తారిఖ్‌కు డా. వీఆర్కే ఫార్మసీ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, మైనార్టీ రైట్స్ ఫోరం అధ్యక్షుడు, జగిత్యాల సెంట్రల్ ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షుడు మీర్ ఖాజీం అలీ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు.

వేంకటేశ్వర స్వామి తిరునక్షత్రం

ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

కోరుట్ల, నవంబర్ 9: పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారి తిరునక్షత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కొలువుదీరిన భూదేవీ, శ్రీదేవీ సమేత వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు జరిపించారు. భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు బీర్నంది నర్సింహాచార్యులు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

కమ్మునూర్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ముంతాజొద్దీన్

సారంగాపూర్, నవంబర్ 9: బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం, కమ్మునూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం తహసీల్దార్ ముంతాజొద్దీన్ పరిశీలించారు. కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు, ధాన్యం కొనుగోళ్లు, తేమశాతం, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. సన్న వడ్లకు బోనస్ గురించి రైతులకు వివరించారు. రైతులు వడ్లను తుర్పారా పట్టాలని సూచించారు. కార్యక్రమాల్లో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, ఏఈవో వినోద్, సొసైటీ సీఈవో రాజేందర్, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెగడపల్లి, నవంబర్ 9: తెలంగాణ రాష్ట్ర బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అందజేయనున్న మహాత్మా జ్యోతిబా పూలే, డా.బీఆర్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం సేవారత్న, సాహితీరత్న, నాట్యరత్న, విద్యారత్న, ఉమెన్ లీడర్‌షిప్ అవార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బహుజన సాహిత్య అకాడమీ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి లక్ష్మీరాజం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15వ తేదీన ఢిల్లీలో నిర్వహించే కాన్ఫరెన్స్‌లో 27 రాష్ట్రాల నుంచి సుమారు 2500 మంది డెలిగేట్స్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

సమగ్ర సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్

జగిత్యాల రూరల్, నవంబర్ 9: జాబితాపూర్ గ్రామంలో శనివారం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి పరిశీలించారు. సర్వే చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.

కల్లెడ సబ్ స్టేషన్‌లో ఫీడర్ బ్రేకర్ ప్రారంభం

ఫీడర్ బ్రేకర్‌ను ప్రారంభిస్తున్న డీఈ

జగిత్యాల రూరల్, నవంబర్ 9: జగిత్యాల రూరల్ మండలం కల్లెడ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన నూతన ఫీడర్ బ్రేకర్‌ను శనివారం అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజనల్ ఇంజినీర్ రాజిరెడ్డి, ఏడీ జవహర్‌లాల్ నాయక్, ఏఈ సుందర్‌నాయక్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ ప్రకటించాలి

బీర్‌పూర్ పాఠశాలలో సభ్యత్వ రసీదులు ఇస్తున్న ఎస్టీయూ నాయకులు

సారంగాపూర్, నవంబర్ 9: ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీర్‌పూర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు జూలై 1, 2023 నుంచి రావాల్సిన పీఆర్సీ వెంటనే ప్రకటించాలన్నారు. ఎస్జీటీలకు సైతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఉచిత హెల్త్‌కార్డులు జారీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పేరి మంజునాథ్, నరేశ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మృతి పట్ల పలువురి సంతాపం

మెట్‌పల్లి/కోరుట్ల, నవంబర్ 9: మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు. ఈ నెల 8న బెంగళూర్‌లోని నారాయణ హృదయాలయ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శనివారం రాత్రి మెట్‌పల్లిలోని స్వగృహానికి బేగంపేట విమానాశ్రయం నుంచి అంబులెన్స్‌లో తరలించారు. బేగంపేట విమానాశ్రయం వద్ద కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆమె భౌతికకాయన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం మెట్‌పల్లిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొమిరెడ్డి జ్యోతక్క మృతికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు సంతాపం తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల నిర్వాహకులు

కోరుట్ల, నవంబర్ 9: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులు ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు ధనుష్, నరహరిని శనివారం ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, ప్రబంధకారిని కమిటీ సభ్యులు చంద్రమోహన్, శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

నూతన కార్యవర్గం

మల్లాపూర్, నవంబర్ 9: మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా బోడ శేఖర్, కార్యదర్శిగా బర్ల మల్లేశ్, దేవాదాయ చైర్మన్‌గా దండుగుల అంజిరాజ్, కోశాధికారిగా ఉప్పులూటి నారాయణ, పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను పలు సంఘాల నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, అభిషేక్, కాశీరాం, శ్రీనివాస్, విజయ్, ప్రభాకర్, పోశయ్య, మల్లేశ్, నర్సయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

రంగపేటలో జ్వరంతో చిన్నారి మృతి

సారంగాపూర్, నవంబర్ 9: మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన ఈరపాక మల్లేశ్-రమ్య దంపతుల కూతురు శాన్విత (9 నెలలు) జ్వరంతో మృతి చెందింది. చిన్నారి మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా, శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

HOUSE FOR SALE

★Hyd. ఆల్వాల్: 100 గజాలు W/F, ఇండిపెండెంట్ ఇల్లు G/F, 1-BHK, N/E-డోర్, వాస్తు, మంజీరా & బోర్, KNR హైవే హాఫ్ Km., క్లియర్ టైటిల్ @ 72 లక్షలకే. ఓనర్: 9701473704.
NT-339316

CHANGE OF NAME

★Bheemari Naresh S/o. Achmaipally Balnarsu, Mother Name Achmaipally Kanakalaxmi, H.No: 6-53/1, Lingannapet, Gambhiraopet mandal, Rajanna Sircilla Dist, my Father & Mother surname was changed to Bheemari Naresh S/o Bheemari Balnarsu, Bheemari Kanakalaxmi (Mother)
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మంచినీటి సరఫరాకు ట్యాంకర్లు ఏర్పాటు చేయాలి

కోరుట్ల, నవంబర్ 9: కోరుట్లలో నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేశ్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

- సారంగాపూర్ మండలం రేచపల్లిలో విషాదం

సారంగాపూర్, నవంబర్ 9: నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం రేవోజీపేటలో ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. వివరాల్లోకి వెళ్తే.. సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల రాజేశం-మల్లీశ్వరి దంపతుల కూతురు పోగుల లత(23)ను 2021, ఆగస్టు 21న నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం రేవోజీపేటకు చెందిన చంద నాగరాజుకు ఇచ్చి వివాహం జరిపించారు. పెళ్లి సమయంలో రూ. 5 లక్షల కట్నంతో పాటు ఇతర లాంఛనాలు అందించామని మల్లీశ్వరి తెలిపారు. కొద్ది రోజులుగా తన కూతురిని అత్తింటి వారు అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, లత శుక్రవారం రేవోజీపేటలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. లతను భర్త, అత్త, మామా కలిసి హత్య చేశారని మల్లీశ్వరీ ఆరోపించారు. మృతి చెందిన విషయం కూడా తమకు సమాచారం ఇవ్వలేదన్నారు. ఈ ఘటనపై దస్తూరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం చేసి రేచపల్లికి తీసుకురాగా దహనం చేయకుండా ఆపారు. లత మృతిపై న్యాయ విచారణ జరపాలని తల్లి డిమాండ్ చేశారు. కాగా, పోగుల లత మృతితో రేచపల్లిలో విషాదచాయలు అలుముకున్నాయి. పోగుల రాజేశం ప్రస్తుతం ఛత్తీస్‌ఘడ్‌లోని జగ్దల్‌పూర్ జైల్లో ఖైదీగా ఉన్నారు. రాజేశంను వెంటనే విడుదల చేయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కుటుంబ సభ్యులు, మానవహక్కుల సంఘాలు కోరుతున్నాయి.

జువ్వాడి కుటుంబసభ్యులకు పరామర్శ

జస్టిస్ జువ్వాడి శ్రీదేవిని పరామర్శిస్తున్న నాయకులు

ధర్మపురి రూరల్, నవంబర్ 9: హైకోర్టు జడ్జి, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జస్టిస్ జువ్వాడి శ్రీదేవి తండ్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి సూర్యారావు ఇటీవల మృతి చెందాడు. సూర్యారావు కుటుంబ సభ్యులను శనివారం మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎంపీటీసీల ఫోరం నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, సీనియర్ వైద్యులు డా.రమేశ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పరామర్శించారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

మేడిపల్లి, నవంబర్ 9: 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్లు వసంత, రవికిరణ్ సూచించారు. భీమారం మండల కేంద్రంలో శనివారం ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. బీఎల్‌వోల వద్ద ఓటరుగా నమోదు చేసుకోవాలని యువతకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజారాం, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, బీఎల్‌వోలు పల్లవి, శ్యామల, కారోబార్ వనిత, యువకులు చెక్కపల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

భీమారంలో అధికారికి ఓటు నమోదు దరఖాస్తు అందజేస్తున్న ఓటరు

పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పోస్టల్ పథకాల గురించి వివరిస్తున్న మేల వర్సిస్ అంజయ్య

కోరుట్ల రూరల్, నవంబర్ 9: పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేల వర్సిస్ అంజయ్య సూచించారు. జగిత్యాల వెస్ట్ సబ్ డివిజన్ ఐపీవో ఆదేశాలతో కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో శనివారం తపాలా శాఖ పథకాలపై ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దారిశెట్టి రాజేశ్, గ్రామస్తులు పెండం లింబాద్రి, దారిశెట్టి గణేశ్, బద్ధం దేవారెడ్డి, రంగం ప్రసాద్, నాయని ప్రసాద్, కొండపల్లి భాస్కర్, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోదావరి నదిలో మృతదేహం లభ్యం

మల్లాపూర్, నవంబర్ 9: వీవీరావుపేట శివారులోని గోదావరి నదిలో రాయికల్ మండలం అయోధ్యకు చెందిన పాకాల శ్రీవర్ధన్ (17) శుక్రవారం నీట మునిగి గల్లంతైన విషయం తెలిసిందే. కాగా, గోదావరి నదిలో శనివారం వేకువజామున యువకుడి మృతదేహం తేలగా గ్రామస్తులు చూసి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. చేతికి వచ్చిన కుమారుడు మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ధర్మపురి: మగ్గిడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావణ్య

ధర్మపురి, నవంబర్ 9: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్ సూచించారు. జైన పీఏసీఎస్ ఆధ్వర్యంలో మగ్గిడి, ఆరెపెల్లి, జైన గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో 'ఏ' గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం చైర్‌పర్సన్ లావణ్యను జైన సహకార సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైన పీఏసీఎస్ చైర్మన్ సొళ్ల నరేశ్, ఏఎంసీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, డైరెక్టర్ మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్, నవంబర్ 9: మండలంలోని పైడిపల్లి, రాంనూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గోపిక-జితేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

పెగడపల్లి, నవంబర్ 9: దోమలకుంట గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి డా.హేమలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి మతిన్, ఓఎస్ వినీత్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కథలాపూర్, నవంబర్ 9: కథలాపూర్ మండలం అంబారిపేటకు చెందిన సోమయ్యకు రూ. 39 వేలు, దుంపేట గ్రామంలో పులి నాగేశ్‌కు రూ. 10,500, కొత్తూరి లతకు రూ. 45 వేలు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి